# చిత్రమయి అర్ట్ గ్యాలరీ డాక్యూమేంటరీ ఫీల్మ్ ను విడుదల చేసిన మంత్రి చందూలాల్.

చిత్రమయి అర్ట్ గ్యాలరీ డాక్యూమేంటరీ ఫీల్మ్ ను సచివాలయంలో పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ఆజ్మీరా చందూలాల్ , మరియు ఆ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తో కలసి ప్రారంబించారు. మాదాపూర్ లోని రెండున్నర ఎకరాలలో 49 వేల చదరపు అడుగుల విస్తీర్ణం లో నెలకోని ఉన్న స్టేట్ ఆర్ట్ గ్యాలరీ అంతర్జాతీయ స్థాయిలో ప్రధర్శనలు నిర్వహిస్తున్నామన్నారు మంత్రి చందూలాల్. ఈ లాంటి గ్యాలరీ అసియా ఖండంలో అతిపెద్ద గ్యాలరీ గా ప్రసిద్ది చేందినందుకు ఎంతో సంతోషిస్తూన్నాను. ఆర్ట్ గ్యాలరీ సందర్శకులు రోజు రోజు కు పెరుగుతున్నారు. సందర్శకులను దృష్టిలో పెట్టుకోని వారికి అర్ట్ గ్యాలరీ కార్యక్రమాలను ఇంకా ఇతర రాష్ట్ర చిత్రకారులు, ఆర్ట్ ప్రధర్శకులు ఈ ఆర్ట్ గ్యాలరీ ని సద్వీనియోగం చేసుకోవటానికి ఈ షార్ట్ ఫీల్మ్ ఎంతో గాను ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము. ఇప్పటికే ఈ ఆర్ట్ గ్యాలరీ ని సుమారు రెండు లక్షల మంది సందర్శకులు సందర్శిస్తున్నారు. వచ్చే సంవత్సరానికి ఈ సంఖ్యను పెంచుకునేందుకు డాక్యూమెంటరీని రూపోందించి విడుదల చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమములో స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ పాల్గోన్నారు.